విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 5, మే 2024 — 8 పేజీలు

మన భూమిపైన జగన్ ఫోటో ఏంటి..?

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: మన భూమిపై ముఖ్య మంత్రి పోటో ఏమిటని పులివెందుల అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి బిటెక్ రవి ప్రశ్నించారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం పులివెందుల నియోజక వర్గం సింహాద్రిపురం మండల కేంద్రంలో బీటెక్ రవితో పాటు అయన సతీమణి లతారెడ్డి, కుమారుడు రామ్ రెడ్డి, సోదరులు మారెడ్డి జయ భరత్ రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే బాబుని మళ్ళీ తెచ్చుకుందామని ఈ ఆకాంక్ష ప్రజల్లో బలంగా వినవస్తోందన్నారు. రాష్ట్రంలో -2లో

సీఎం జగన్‌కు అద్దం గిఫ్ట్

కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్ షర్మిలారెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి అద్దం గిఫ్ట్‌గా పంపుతున్నట్లు ఏపీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్ షర్మిలారెడ్డి తెలిపారు. అద్దంలో మీకు మీరు కనిపిస్తున్నారా, లేక చంద్రబాబు కనిపిస్తున్నారా చూసుకోవాలన్నారు. జగన్ మానసిక సంతులనపై నాకు ఆందోళనగా వుందన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ మానసిక పరిస్థితి గురించి నాకు భయంగా వుందన్నారు. తాను పంపిస్తున్న అద్దంలో మీ మొహం కనిపిస్తుందా, లేక చంద్రబాబు కనిపిస్తున్నాడో చూసుకోవాలన్నారు. నేను చంద్రబాబు నాయుడుతో చేతులు కలిపినట్లు, కంట్రోల్ చేస్తున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని, ఒక్క సాక్ష్యం అయినా, ఒక్క ఆధారం అయినా చూపించగలరా అని ఆమె ప్రశ్నించారు. జగన్ ఒక భ్రమలో వున్నారన్నారు. జగన్ ఏదో ఊహల్లో వున్నట్లు వున్నారన్నారు. జగన్ వైఖరి మాలోకంను తలపిస్తోందన్నారు. నా జన్మకి నేను చంద్రబాబును ఒక్కసారి మాత్రమే కలిశానన్నారు. నా కొడుకు పెళ్లికి పిలవడానికి మాత్రమే వెళ్లానన్నారు. ఆనాడు వైఎస్సార్ కూడ పెళ్లి కార్డు ఇవ్వడానికి వెళ్లాడని, అదే స్ఫూర్తితోనే నేను చంద్రబాబును పిలవడానికి వెళ్లానన్నారు. నేను ఐదు నిమిషాలు కూడ ఏనాడూ బాబుతో మాట్లాడలేదన్నారు. నేను చంద్రబాబు చెప్తే నీకోసం 3,200 కిలోమీటర్లు పాదయాత్ర చేశానా, బాయ్ బాయ్ బాబు అని క్యాంపెయిన్ చేశానా అని ప్రశ్నించారు. సునీత, రేవంత్ కూడ చంద్రబాబు చెప్పినట్లు వింటారని చెపుతున్నారన్నారు. చంద్రబాబు ఎంత పవర్ పుల్ అయ్యారో ఆయనను పెద్ద చేసి చూపిస్తున్నారో ఆలోచన చేయాలన్నారు. జగన్ మానసిక పరిస్థితిపై నాకు ఆందోళనగా వుందన్నారు. ఈ మధ్య జగన్ నేషనల్ మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారన్నారు. నేను చంద్రబాబు మనిషి అంటున్నారని, నన్ను చంద్రబాబు కంట్రోల్ చేస్తున్నారని, నేను చంద్రబాబు మాట వింటున్నానని చెపుతున్నారన్నారు. నేను వైఎస్సార్ బిడ్డను, నేను ఎంత మొండి దాన్నో జగన్‌కు తెలుసని, నేను ఎవరో కంట్రోల్ చేస్తే తిరిగే వ్యక్తిని కాదన్నారు. నాకు ఎవరో ఏదో చెప్తే నమ్మే వ్యక్తిని కాదన్నారు.

బి.జె.పి అధికారంలోకి వస్తే 4 శాతం రిజర్వేషన్లు మాయం: బి.జె.పి అధికారంలోకి వస్తే 4 శాతం రిజర్వేషన్లు మాయం అవుతాయని వై.ఎస్ షర్మిలారెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసే బి.జె.పికి ఓటు వేద్దామా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్‌కు ఓటు వేసినా బి.జె.పికి వేసినట్లునన్నారు. బి.జె.పి అంటే బాబు, జగన్, పవన్ అన్నారు. రాష్ట్రంలో బి.జె.పి వీళ్ల ముగ్గరిలోనే వుందన్నారు. బి.జె.పి ప్రతి బిల్లుకు జగన్, బాబు మద్దతు తెలిపిన వాళ్లే అన్నారు. బి.జె.పి మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ముస్లింలకు భద్రత వుండదన్నారు. ముస్లింలు ఊపిరి పీల్చుకొనే పరిస్థితి వుండదన్నారు. బి.జె.పి ఈ దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. మతాల మధ్య మంటలు పెడుతోందన్నారు. ఆ మంటల్లో బి.జె.పి చలి కాచుకుంటుందన్నారు. ముస్లింలకు వైఎస్సార్ 4 శాతం రిజర్వేషన్ తెచ్చారని, ఇప్పుడు బి.జె.పి ఆ రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తోందన్నారు. మతపరమైన రిజర్వేషన్లని కామెంట్స్ చేస్తోందని, వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు ఇచ్చే రిజర్వేషన్లు మతపరం ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. బి.జె.పి ఇలా కామెంట్స్ చేస్తుంటే జగన్ ఒక్క రోజు కూడ ప్రశ్నించడం లేదన్నారు. అంతకు ముందు షర్మిల మద్యంపై నవ సందేహాలకు సంబంధించి జగన్‌కు లేఖ వ్రాశారు.

హత్యా రాజకీయాలను..

యువత ప్రోత్సహించొద్దు

- అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి అవకాశాలు
- వందరోజుల్లోనే అన్నమయ్య బాధితులకు న్యాయం చేస్తాం
- యువతతో మాట్లాడేందుకే రాజంపేటకు వచ్చా
-రాజంపేటలో టిడిపి జెండాను రెపరెపలాడిస్తాం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర -రాజంపేట : తెలుగు దేశం పార్టీ హత్య రాజకీయాలకు దూరంగా ఉంటుందని, యువత కూడా అలాంటి రాజకీయాలను ప్రోత్సహించరాదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తెలియజేశారు. శనివారం రాజంపేట పట్టణంలోని విద్యానగర్ లో ఏర్పాటు చేసిన యువగళం బహిరంగ సభలో నారా లోకేష్ బాబు యువతతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతతో ముఖాముఖి కార్యక్రమంలో ద్వారా లోకేష్ బాబు పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ వైయస్సార్సీపి అడ్డగోలు విధానాల వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు సైతం ఇతర ప్రాంతాలకు తరలి యువత నిరుద్యోగులుగా మిగిలారని., గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్నారని ఆరోపించారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలకుల వలన రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల వెనకబడిందని, ఇసుకాసురుల ధన దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి వందల కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను తాము అన్ని విధాల ఆదుకుంటామని, ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానం ప్రారంభిస్తామని తెలిపారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై నేరుగా వారి కష్టనష్టాలు తెలుసుకున్నానని, రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో కుల, మత, వర్గ, ప్రాంత బేదాలు చూపకుండా అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని, ప్రజలకు సమన్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం కొనసాగిస్తూనే అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. రాజంపేట -5లో

జగనన్న మ్యానిఫెస్టో పేదలకు అండ :ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మ్యానిఫెస్టో పేద బడుగు బలహీను వర్గాలకు అండ అని ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండలం మెయిన్ విలేజ్ నందు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎంపి, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి జగనన్న మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. మరో సారి జగనన్న ను ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోపెట్టి రుణం తీర్చుకుందామని కోరారు. కూటమి అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలను అన్నింటినీ రద్దు చేస్తారన్నారు.ఆరాచకాలు దౌర్జన్యాలు పెరిగిపోతాయన్నారు. వ్యవస్థలన్నింటి భ్రష్టు పట్టిస్తారన్నారు. వాలంటీర్లకు గౌరవేతనం 10,000 రూపాయలు ఇస్తామని చేప్పే చంద్రబాబు మాటలు నమ్మవద్దని కార్యకర్తలకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి టూరిజం డైరెక్టర్ మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, సర్పంచులు నూక జయపాల్ రెడ్డి, జరుగు నారాయణరెడ్డి, ఒజి అనిల్ కుమార్ రెడ్డి,కౌలూరు నారాయణ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, శివారెడ్డి,అమర్ రెడ్డి, సింగమాల రామసుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉచిత హాకీ కోచింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం నందు బాలబాలికలకు ఉచితముగా హాకీ నేర్పబడు నని రాజు హాకీ అకాడమీ వారి నేతృత్వంలో ,సిఐ చంద్రశేఖర్ హాకీ ఫౌండర్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో, బాలబాలికలకు ఉచితముగా హాకీ నేర్పబడునని అన్నమయ్య జిల్లా హాకీ సెక్రెటరీ ఈ. నాగేశ్వరరావు తెలిపారు .ప్రతి ఒక్క క్రీడాకారు లకు స్టిక్ ,బాలు ఉచితంగా ఇవ్వబడును. అంతేకాకుండా క్యాంప్ అనంతరం ప్రశంస పత్రాలు కూడా ఇవ్వబడునన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్ క్రీడాకా రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలియజేస్తున్నా మన్నారు. కోచ్‌లు సుబ్బు ,నారాయణ ,రాజి. సమయం ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు నేర్పబడునన్నారు.

కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని స్థానిక గర్ల్స్ స్కూల్ ఏరియాలో నివాసముంటున్న కాంగ్రెస్ జిల్లా సేవదల్ మహిళ అధ్యక్షురాలు షేక్.గౌసియా ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి.రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు ఈమెతో పాటు షేక్.ఆశా, మున్ని, కాంతమ్మ, సునీత, ఫయాజ్, ఇర్ఫాన్ మరికొంత మంది టీడీపీలో చేరారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారందరినీ బిటెక్ రవి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్.మహబూబ్ భాషా, జెండమను విధి బాబాఫక్రుద్దీన్,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.ఖాసీం వల్లి,కదిరి.గంగాధర్ రెడ్డి,అజమతుల్లా, షేక్.సమద్, జనసేన ఉమర్,అక్రమ్ భాషా, బాబా,అమీర్ భాషా,ఇస్మాయిల్ మరి కొంతమంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర- రామాపురం: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలం లోని బండపల్లి పంచాయతీలోని నందలూ రు వాండ్ల పల్లె, పొత్తూకురు పల్లె, హరిజన వాడ. భయనేని హరిజన వాడ. బండపల్లి వెంకటరెడ్డి గారి పల్లి కుమ్మరపల్లి పంచాయతీలోని కొమ్మరపల్లి. నడిగడ్డ పల్లి దూదేకులపల్లి.మిద్దె కాడపల్లి. హరిజన వాడ రెడ్డివారిపల్లి. చురుక వాండ్లపల్లి మన్నేరు వాండ్లపల్లి కురవపల్లి గ్రామాలలో శనివారం టిడిపి పార్టీ కార్యకర్తలతో నాయకులు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల లో ఆయనకు మహిళలు ప్రజలు పూలహారాలు తో స్వాగతం పలికారూ. గ్రామాల్లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టి ఆత్మీయతతో ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ లో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500 రూపాయలు .తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ15000 రూపాయలు. దీపం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం. అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఎడాదికి రూ 20000 రూపాయలు ఆర్థిక సాయం. ఇంటింటికి పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి పథకము. రాష్ట్రంలోని నిరుద్యోగుల కు 20 లక్షల ఉద్యోగాలు. ప్రతి నిరుద్యోగి యోగలం నిధి కింద నెలకు రూ 3000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి. నందలూరి కరుణాకర్ రెడ్డి. రాజగోపాల్ రెడ్డి .వెంకట బసిరెడ్డి, ప్రతాపరెడ్డి .నారాయణరెడ్డి. సూర్య కుమార్ రెడ్డి. సహదేవరెడ్డి. రామ్మోహన్ రెడ్డి. ఊరుగాయల బసిరెడ్డి. రాజారెడ్డి. సుకుమార్ రెడ్డి. వెంకట్రామిరెడ్డి. బసిరెడ్డి. వై చెన్నారెడ్డి .ప్రదీప్ రెడ్డి .నాగేంద్ర. రామిరెడ్డి. కృష్ణారెడ్డి. మస్తాన్. పెంచల్ రెడ్డి. రామకృష్ణారెడ్డి. మండల ముఖ్య నాయకులు గ్రామ ముఖ్య నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ మేరకు కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, సింహాద్రిపురం మండల నాయకుడు శివల ఆధ్వర్యంలో ప్రచారం సాగింది. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డిల హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. పులివెందుల ప్రాంతంలో కాంగ్రెస్‌పార్టీకి భారీ మెజారిటీ వస్తుందని రమేష్, శివలు ధీమా వ్యక్తంచేశారు.

100 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో రిక్షా కాలనీ లో శని శనివారం ఎర్రగుళ్ల గోపయ్య పి పెంచలయ్య ఈ నరసింహ ఆధ్వర్యంలో 100కుటుంబాల వారు వైకాపా వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఎన్డీఏ కుటమీ అభ్యర్థి బొజ్జా రోషన్న తెలుగుదేశం పార్టీ కండవల వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఎన్డీఏ కూటమి అభ్యర్థిబొజ్జ రోశాన్న మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని కల్ల బొల్లి మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న రైతులకు సాగు నీరు అ0డాలన్న పట్టణంలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. బద్వేల్ అసెంబ్లీ స్థానంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం పువ్వు గుర్తుపైన పార్లమెంట్ అభ్యర్థి భూపేసి రెడ్డి సైకిల్ గుర్తు పైన ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రెడ్డి, చిన్ని, సుబ్బారావు, నండా పాల్గొన్నారు.

..జగన్ ఫోటో ఏంటి?

(మొదటి పేజీ తరువాయి) అరాచక పాలన వల్ల విసిగి వేసారిన ప్రజలు మార్పు కోరుకుంటున్నా రన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందన్నారు. జూలై 4వ తేదీన రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకావడం తథ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా ముక్త కంఠంతో నినదిస్తున్నారు. లాక్కున్న భూములను వెనక్కి రప్పిస్తామని, అలాగే ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేస్తామని మాజీ సీఎం చంద్రబాబు హామీనిచ్చారన్నారు. కార్యక్రమంలో ఆయా టీడీపీ మండల ఇంచార్జిలు,నాయకులు, పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో నిరుపేదలకు వరం

విశాలాంధ్ర-గాలివీడు: అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్వావలం బన, బడుగు బలహీన వర్గాలకు, ఉద్యోగులు, నిరుద్యోగ యువతకు భరోసానిచ్చేలా టీడీపీ జేఎస్పీ మేనిఫెస్టో ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ సర్వత్రా హర్షాతి రేకాలు వ్యక్తమవుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాయలసీమ అధికార ప్రతినిధి (యుఎస్ఏ-ఎన్.ఆర్.ఐ) చెంచు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గాలివీడు మండ లం గోరాన్ చెరువు గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు,యువతకు 20 లక్షల ఉద్యోగాల, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతి,తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు (కుటుంబంలో ఎంత మందికి ఉంటే అంత మందికి), ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 (18 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల వరకూ),బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం,ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్, పింఛన్ నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తి దివ్యాంగులైతే రూ. 10 వేలు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం,వలంటీర్లకు నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం వంటి కూటమి మేనిఫెస్టో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్లో కదనోత్సాహాన్ని నింపుతోందన్నారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో జరిగిన అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులను ఎండగడుతూనే... సూపర్ సిక్స్ పథకాల లబ్ధి గురించి ప్రజలకు వివరిస్తూ కమలం, సైకిల్ గుర్తుకు ఓటువేసి టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా అభ్యర్థిం చారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **S. NISAR AHAMAD** S/o. **Haji Pyarejan, D.No. 12/5, Thyagaraja Street, Madanapalle - 517325**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **164-MADANAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **S. NISAR AHAMAD** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	1st Addl Junior Civil Judges Court, Madanapalle	**Case Number not allotted**	**Pending**	**FIR No. 46/2024 Nimmanapalle P.S., Annamayya District U Sec 188 IPC On 22-03-2024,** the accused has conducted meeting with the some other persons outside the mosque in violation of Election notification

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
		NOT APPLICABLE	

S. NISAR AHAMAD
S/o. **Haji Pyarejan,**
D.No. 12/5, Thyagaraja Street,
Madanapalle - 517325, ✆ 9885752124

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- రామసముద్రం: ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మదన పల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష భార్య గుల్నాజ్ బేగం ఓటర్లను అభ్యర్థించారు శనివారం ఆమె మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ రామసముద్రం సర్పంచ్ గౌని వారి కవితతో కలిసి ఇంటింటా తిరిగి సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు కమలం గుర్తుపై రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కృష్ణంరాజు యాదవ్ శివ శంకర్ రాజేష్ అల్తాఫ్ వహీద్ రమేష్ రెడ్డి జనసేన నాయకుడు సికిందర్ ఫయాజ్ అల్తాఫ్ బాబా బండి మస్తాన్ జాకీర్ సర్దార్ ఆరిఫ్ మతిన్ టబ్బు గుల్జార్ బాలాజీ నాగరాజా తదితరులు పాల్గొన్నారు

మిట్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం వారు కంప్యూటింగ్ మరియు ఇంటెలి జెంట్ సిస్టమ్స్ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును కలశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీతు శర్మ, బ్రిల్లియో టెక్నాలజీస్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడం వల్ల నూతన టెక్నాలిజీలో జరుగుతున్న దిన దినాభివృధి గురుంచి తెలుసుకొనుటకు వీలు ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా ఆన్లైన్లో విచ్చేసిన సింగపూర్కు చెందిన శ్రీరామ్ వాసుదేవన్, ఫిన్టెక్ సర్వీసెస్ ఇంజనీర్ ఆన్లైన్లో ప్రసంగం చేశారు. ఆయన మాట్లా డుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్లో గల అప్లికేషన్ పై విద్యార్థులకు అవగహన పెంచారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ మాటా డుతూ ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటుచేసిన సిఎస్ఇ-ఎఐ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ కె చొక్కనాథన్, సిఎస్ఇ-ఎఐ డిపార్ట్మెంట్ కన్వీనర్ డాక్టర్ కె హేమలత లను అభినందనలు తెలియజేసారు. ఈ అంతర్జాతీయ సదస్సు కు సుమారు 156 పరిశోధన పత్రాలు వివిధ విభాగాల నుంచి వచ్చాయని ఆయన అన్నారు.

టిడిపి నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర- మదనపల్లె: మండలంలోని సంఘు సముద్రం పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్తలు గుర్రం కొండ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ ఆధ్వ ర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఐదు సంవత్సరాలు ప్రతి పేద కుటుంబానికి అందాయని. కులం మతం పార్టీల తీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి అనికొని యాడారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురుల్లా శివ పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరిక

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : బద్వేలు వైయస్సార్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి సమక్షంలో పోరుమామిళ్ళ టౌన్ వాస్తవ్యులు షేక్ పన్నెకట్ల భాషా, షేక్ హుస్సేన్ భాషా, షేక్ నంద్యాల మహబూబ్ బాషా, పన్నెకట్ల హాబీబుల్ల, పన్నెకట్ల షాకీర్, ఆయూబ్, మహబూబ్ బాషా, ఫిరోజ్ , ఇస్మాయిల్ తదితరులను పార్టీలోకి సాదరముగా ఆహ్వానించడం జరిగినది.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఈ నెల 13వ తేదిన జరగబోయే సార్వ త్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు అందరూ సహక రించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆడిషనల్ ఎస్పీ వెంకటరాముడు పేర్కొన్నారు. మండలంలోని తాళ్ల ప్రొద్దుటూరు, కొండా పురం పోలీస్ స్టేషన్ల పరిధిలో గల క్రిటికల్ గ్రామాలైన టి.కోడూరు, సిరిగేపల్లి, తాళ్ల ప్రొద్దుటూరు, సుగుమంచిపల్లి, పొట్టిపాడు, పి.అనంత పురం, చౌటిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిం చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వినియోగిం చుకునేలా బారత రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా నిర్భయంగా ఓటు వేసేలా చూడటం పోలీసుల కర్తవ్యం అని అందుకు ఎవరైన విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రా మాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకుకావాలని పంతాలు పట్టింపులకు పోయి సమస్యలకు కారణం కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, కొండాపురం సీఐ వేణుగోపాల్, తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ చంద్రశేఖర్, కొండాపురం ఎస్ఐ యోగేంద్ర పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

చల్లపల్లి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లె: మండలంలో శనివారం బిజెపి చలపల్లి నరసింహ రెడ్డి కూటమి అభ్యర్థు జయచంద్ర రెడ్డి మరియు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లను గెలిపించాలని ఆయన తెలిపారు. ఎంపీ గా కిరణ్ కుమార్ రెడ్డి నిగెలిపిస్తే నియోజకవర్గాన్నిఅన్ని విధాలా అభివృద్ధి.చేస్తామని నియోజక వర్గానికి తాగు నీరు మరియు సాగు నీరు అందేలా హంద్రీనీవా కాలవలు పూర్తి చేసి నియోజక వర్గంలో కరువును శాశ్వతంగా లేకుండా చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్య క్రమంలో నల్లారి నిరూప్ కుమార్ రెడ్డి టీడీపీ మండల జిట్టా వేంకటరమణ జనసేన అధ్యచ్చు శంకర బిజెపి అధ్యచ్చు లక్ష్మి నరాయణ మండల కూటమి నాయకు లు నాగురి ఆశ్రఫ్ గంగా ధర మల్లి నాయక్ శ్రేరాములు నానబాలప్రసాద్ మిట్టల్లా పల్లి విశ్వనాథ్ రెడ్డి మండల వారి పల్లి వేణుగోపాల్ రెడ్డి మరియు.ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అనిబిసెంట్ గ్రౌండ్, వైఎంఆర్ కాలనీలలో పార్క్ల నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధి పెద్దాయన వరదరాజుల రెడ్డితోనే సాధ్యం అని కావున ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్తల సుధాకర్ రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, రసూల్, గౌస్, బూతూరు వెంకట్రామిరెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వద్దిరెడ్డి రామమునిరెడ్డి, డి.మహమ్మద్ రఫీ, సుభాన్ బాషా, మీరావల్లి జయరామ్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ పరిధిలోని బ్రహ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీస్, సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. క్రిటికల్ గ్రామాలైన డి.నేలటూరు, ఈ.నేలటూరు. గుండాపురం, గొడ్లవీడు, పిసి పల్లి, ముడమాల, జవుకుపల్లి, ఎర్రంపల్లి, తోట్లపల్లి, నర్సన్నపల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

టీడీపీ ప్రభుత్వం వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మున్సిపల్ పరిధిలోని 33, 24 వార్డు రామేశ్వరం రోడ్డు, గురువయ్యతోట ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రజలకు ప్రయోజనకరమని కావున మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా భూపేష్ రెడ్డిలకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బద్వేలి శ్రీనివాసులరెడ్డి, రవీంద్రారెడ్డి, చల్లా రాజగోపాల్యాదవ్, చల్లా రవి, ఖలీల్, నందం సీతారామయ్య, నందం కుమార్, పోలంకి రాజారాం, బసిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, మార్తల లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు మండలంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు రాజ కీయ రంగప్రవేశం చేయడంతో వైసిపి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. మైసూరు వారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైసిపి ఎంపిటిసి బల్లెపల్లి మణి, పార్థసారథి, వెంకటేష్, బ్రహ్మయ్య, నరసింహులు, చలపతి, పగడాల మణితో పాటు 30 కుటుంబాలు శనివారం బత్యాల చంగల్ రాయులు నివాసం వద్ద ఆయన సమక్షంలో వైసిపి ని వీడి టిడిపి లో చేరారు. టిడిపి చేరిన ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలకు బత్యాల టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ని వీడి టిడిపి కి జైకొట్టిన వారికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. కూటమి అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సారథి నారా చంద్రబాబునాయుడు కు పట్టం కడదామని పిలుపు నిచ్చారు. నియోజక వర్గంలో రాజకీయ పట్టు వ్యూహాత్మ కంగా సాధిస్తామన్నారు. బత్యాల ట్రెండ్ తో వైసిపి కొట్టుకుపోవడం ఖాయం అని టిడిపి లో చేరిన ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. నాయకులు అందరం కలిసి కట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. దెబ్బ తిన్న సైకిల్ కు నూతన మరమ్మతులు చేపట్టి స్పీడు పెంచుతామన్నారు. నియోజక వర్గంలో వైసిపి లో అసంతృప్తితో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులపై బత్యాల డేగ కన్ను వేశారు. ఈ కార్యక్రమంలో మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సాధు శివరామయ్య, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, బత్తిన ఆనంద్ యాదవ్, బొక్కసం సునీల్, గ్రంథి బాలసుబ్రమణ్యం, సయ్యద్ లాల్ భాష, బల్లెపల్లి వెంకటయ్య, స్టేట్ మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం, మహమ్మద్ జిక్రి, నగిరిపాడు ఎంపిటిసి కొండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం అంకెవానిపల్లె గ్రామంలో శనివారం పులివెందుల అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి బిటెక్ రవి ఆయన సతీమణి మారెడ్డి లతారెడ్డిలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన బిటెక్ రవికి గ్రామ టీడీపీ నాయకులు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మేనిపెస్టో అంశాలను వారు ప్రజలకు వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా తనను అలాగే కడప లోక్‌సభ అభ్యర్థిగా భూఫేస్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని బిటెక్ రవి కోరారు. కార్యక్రమంలో ఆయన టీడీపీ మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, పాల్గొన్నారు.

ఎన్‌డిఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజకవర్గంగోపవరం మండలంకాలవ పల్లి పంచాయతీలో ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న తరపున తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూజగన్ ఐదేళ్ల పాలనలో జరిగినటువంటి నష్టాన్ని ఆర్థిక విధ్వంసాన్ని, చూశారు కదా అని, రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అవ్వ తాతలకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ మీ ఇంటికి వచ్చి అందిస్తారనిభరోసా ఇస్తూ, జగన్ వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా మీ భూములను సైతం తన దగ్గర ఉంచుకుని మీకు ఎటువంటి హక్కులు లేకుండా చేయాలని చూస్తున్నారు. ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాలవపల్లి సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు, బాదిరెడ్డి వీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి రమణయ్య ఝాన్సీ తెలుగుదేశం పార్టీ,బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే లక్ష్యంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ప్రచారం

విశాలాంధ్ర-కడప రూరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాష, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ శనివారం కడప నగరంలోని శంకరాపురంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడిమె జయరాజు మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఓటమే లక్ష్యంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. వైకాపా కడప ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామన్నారు. కడప నగరం గడప గడపలో వైసీపీకి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైకాపా రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు వీర సుబ్బరాయుడు, పూజ, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గడప గడపకు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల టౌన్ నందు ఉద్దికట్ట, సుంకేసులపల్లి గ్రామాలలో బద్వేల్ నియోజకవర్గ వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వ నాథరెడ్డి గడప గడప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కడప జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని, బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుధని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ప్రజల ఆస్తులు స్వాహా చేయడానికే భూ హక్కుల చట్టం!!

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: దేశంలో 29 రాష్ట్రాలలో లేని భూహక్కుల చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండ చేసిందని, ప్రభుత్వం దీనిని రద్దు చేయకుంటే మరో బలమైన ఉద్యమాన్ని చేయవలసి వస్తుందని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి .రెడ్డయ్య ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తేవాలనుకుంటే ఉన్న చట్టాల కంటే మెరుగైనదిగా ఉండాలి కానీ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం -22 ప్రజల ఆస్తులకు ఏమాత్రం భద్రత ఇవ్వదని వారన్నారు. ప్రజల ఆస్తులకు టైటిలింగ్ చట్టంతో శాశ్వత హక్కును కలిగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారికి శాశ్వతంగా ఆస్తులు దూరమయ్యే పరిస్థితులు ఈ చట్టంతో వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ న్యాయవ్యవస్థ అనేవి దేనంతటికీ అవి స్వతంత్ర వ్యవస్థలని ఇవి స్వతంత్రంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ ఉంటుందని వారు అన్నారు. ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ణయించే అధికారం న్యాయవ్యవస్థకు రాజ్యాంగం కల్పించిందని కానీ భూ హక్కుల చట్టం రెవెన్యూ అధికారులను న్యాయ మూర్తులను చేస్తూ ప్రజల ఆస్తులకు హక్కులను వారు నిర్ణయించేటట్లుగా ఈ చట్టం ఉందని దీనివలన న్యాయ వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన స్వతంత్రతను కోల్పోయే పరిస్థితి వస్తుందని దీనితో ప్రభుత్వంలో ఉండే రాజకీయ నాయకులు చెప్పినట్లు భూములు హక్కులు నిర్ణయించబడతాయని ఈ పరిస్థితి సమాజానికి పెద్ద ప్రమాదం అని వారన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 553 సివిల్ కోర్టులు 12 వేల మంది సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నప్పటికీ కేసులు ఆలస్యం అవుతున్నాయని అయితే టైటలింగ్ యాక్టర్ ప్రకారం 26 ట్రిబ్యునల్స్ రాష్ట్రంలో పనిచేసి త్వరితగతిన కేసులు పరిష్కరిస్తామని చెప్పడం అందరి చెవుల్లో పువ్వులు పెట్టడమే నని వారన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రంలో ఉన్న 553 సివిల్ కోర్టులలో వివాదాల పరిష్కారానికి కేసులు వేయడం కుదరదని ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను హైకోర్టులో రివిజన్ మాత్రమే చేయవచ్చునని దీనివలన ప్రజలకు ఎలాంటి ఉపయోగ ఉండదని వారన్నారు. ట్రిబ్యునల్స్ లో భూమి హక్కు పత్రాలన్నిటిని పైన సమగ్ర విచారణ ఉండదని రాజకీయ నాయకులు చెప్పిన విధంగా రెవెన్యూ అధికారులు విచారణలు జరుగుతాయని వారన్నారు. వివాదాలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అలా కాకుండా న్యాయ వ్యవస్థను తన చేతుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రయత్నించడం సరైంది కాదని వారన్నారు. ఈ చట్టం వలన ప్రజల ఆస్తులుకు భద్రత దీనిని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా న్యాయ వాదులు, ప్రజా సంఘాలు రెండు నెలల పాటు వివిధ రూపాలలో ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం చాప కింద నీరు లాగా ఈ చట్టాన్ని అమలు చేయాలని చూస్తోందని అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా మరో బలమైన ఉద్యమాన్ని ప్రభు త్వానికి వ్యతిరేకంగా చేయవలసి వస్తుందని వారు హెచ్చ రించారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బారాసోసియేషన్ సహాయ కార్యదర్శి డి. నాగ ముని,న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు ఆనందకుమార్ చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమ యున్ భాష, రెడ్డి భాష ఖాదర్బాషా, రవిశంకర్, ఇలియాస్ భాష ,వరలక్ష్మి, ఖుష్నుమ, ఉత్తేజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి టిడిపిలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం నంద్యాలంపేట పంచాయతీ భాగ్యనగర్ గ్రామాని కి చెందిన వైస్సార్సీపీ నాయకులు ఆవుల పెద్ద గురవయ్య, బయబోయిన వెంకట సుబ్బయ్య, యనమల ఆంకి రెడ్డి, నగిరి వసంత, పాశం హుస్సేన్, నగరి శ్రీను, పిట్టా గుర్రయ్య, కొండా వెంకటేష్, యనమల చిన్న ఆంకి రెడ్డి, పెద్దపోతు వెంకట నారాయణ, పెద్ద గంగయ్య, నూకాబోఇన జయరాం, ఆవుల చిన్న గుర్రయ్య, నగిరి సుబ్బా నాయుడు, పెద్ద పోతూ నారాయణ. పెరుగు సుబ్బారావు,బ్రహ్మ నాయుడు, ఈశ్వర్ నాయుడు, మంచినేని పాల కొండా నాయుడు,ఎస్టీ చేదమాల నాగరాజు రాగి రాముడు,50కుటుంబాలు మరియు వారి అనుచరులు పాల్గొన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కేశలింగయ్య పల్లె కి చెందిన వైకాపా నాయకులు టిడిపిలో చేరిక వీరభద్రుడు, పవన్ కుమార్, వినోద్ కుమార్, నడిపి వీరయ్య, పోతులూరయ్య, నర్సరీ శాంతయ్య, వీరయ్య, పోతురాజు శంకర్, మధు, భాస్కర్, బండి జయరామ్, రాజేష్, కే.పీ.శివలింగయ్య, కే. పి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. మైదుకూరు నియోజకవర్గం ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ వారికి టిడిపి కండవలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కమల కూరు గ్రామంలోప్రముఖ రైల్వే కాంటాక్ట్ మంచూరి.సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి,ఎన్నికల ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా కమలాకూరు గ్రామంలో చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీకూలీ లను కలిసి ఉమ్మడి బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోషన్న కు కమలం గుర్తుపై కడప ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి భూపేష్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అధికారం లోకివస్తే చేపట్టే కార్యక్రమాలు కూలీలకు వివరించి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను కూలీలకు పంచారు. ఈకార్యక్రమంలో నాయకులు పొత్త పినరసింహ, కొల్లువెంకట సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డిఉపతిసుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, సూర్య, మన్యం భాస్కర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కూటమి అభ్యర్థులను గెలిపించాలని ముక్కా రూపానందరెడ్డి అధ్వర్యంలో శనివారం ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి తనయుడు సాయి వికాస్ రెడ్డి సతీమణి శిరిష రెడ్డి ఆనంతరాజుపేట,ఓరంపాడు, పాపి రెడ్డిపల్లి తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సారథి చంద్రబాబునాయుడు కు పట్టం కడదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,వరికూటి నాగరాజ, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, కారుమంచి సంయుక్త, ముద్దపోలు రామసుబ్బయ్య,సభాపతి, గిద్దలూరు భానుప్రకాష్, కమతం నాగరాజ,గ్రంధి బాలసుబ్రమణ్యం,ముప్పాల రాజశేఖర్ రాజు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీఎండీ నజీర్ అహ్మద్ విస్తృతం గా ప్రచారం నిర్వహించారు. శనివారం పాత బస్టాండు సమీపంలోని ప్రతి షాపు యజమా నులను కలిసి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

టీడీపీ,జనసేనల ఉమ్మడి మేనిఫెస్టో ఒక చరిత్ర

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో ఒక చరిత్ర అని.. ఇతర రాష్ట్రాలలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రులు కూడా ప్రజా శ్రేయస్సు ఆలోచించి ఇటువంటి పథకాలు అమలు చేయలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్ను రద్దు చేస్తామన్నారు. అలాగే పెట్రోల్ డీజిల్ ధరల నియంత్రణ ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు పి ఆర్ సి ఐఆర్ ఇస్తారని తెలిపారు. రాయితీపై వ్యవసాయ యంత్రాంగ పరికరాలు రైతులకు ఐదేళ్లలో లక్ష 90% రాయితీపై బిందు సేద్యం మత్స్యకారులు 20 వేల రూపాయలు నూతన మేనిఫెస్టోలో చంద్రబాబు నాయుడు గారు ప్రకటించారని తెలిపారు. ఓడిపోయే శ్రీకాంత్ రెడ్డి కి ఓటు వేసి ఓటు దుర్వినియోగపరచవద్దండి ఓటు అనేది చాలా పవిత్రమైనది అత్యధిక మెజార్టీతో గెలుస్తున్న అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డికి అందరూ ఓటు వేయండి రాయచోటి భవిష్యత్తును కాపాడుకుందాం అని చెప్పి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, సంజీవరెడ్డి, దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ పెద్ద సుబ్బయ్య నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మునిసిపా లిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన పెనుగొండ పెద్ద సుబ్బయ్య (85 సంవత్సరాలు) శనివారం మరణించడం తో ఆయన భార్య కొండమ్మ, కుమారులు వెంకటరమణ, వెంకట క్రిష్ణ, శ్రీనివాసులు, కుమార్తె తులసి, కోడళ్ళు శోభ, నాగలక్ష్మి, దేవి, మనవ ళ్ళు విజయ్ కుమార్, వినోద్, రవి, హరి, అనీల్,చంటి మనవరాళ్లు విజయలక్ష్మి, రోజా, సౌదామణి, అరుణ, అమల లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించి నప్పుడు నేత్రదానం పై అవగా హన కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణా నంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధుల కు చూపు ఇవ్వడం తో పాటు మరణించిన తరువాత కూడా జీవించే బృ హత్కార్యం మని షికి దేవుడు ఇచ్చిన గొప్ప వరం అన్నారు. ఈ సంద ర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను బంధువు లు, సన్నిహితులు సేవా సమి తి బృందం అభినం దించా రు. ఈ సందర్భంగా రాజు మా ట్లాడుతూ మనిషి మర ణానం తరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో ఈ లోకాన్ని చూడలేక బాధ పడుతున్న అంధులకు ఈ లోకాన్ని చూపించడం తో పాటు మరణించిన తరువాత కూడా ఈ లోకాన్ని చూసే బృహత్కార్యం ఈ నేత్రదానం అని కావున కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదానం పై అవగాహన కల్పించి నేత్రదానం కి అంగీకరించిన అనంతరం 9966509364 లేదా 7093204537 లకు సంప్రదిస్తే మృతదేహం నుండి కార్నియా లను సేకరిం చి అంధుల కు ఈ అందమైన ప్రపంచాన్ని చూపించేం దుకు ప్రతి కుటుంబం నేత్రదా నాన్ని కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు

బీజేపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని గుడ్లపల్లె పంచాయతీ తోపాటు పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా జనరల్ సెక్రెటరీ కృష్ణ యాదవ్,నరేంద్ర రాజు, అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి, మండల అధ్యక్షుడు నాగరాజా, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచరాయు డు, కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, జనరల్ సెక్రెటరీ లు వెంకటరమణ నాయుడు నాగ మునయ్య మాజీ జోనల్ ఇంచార్జ్ వెంకటరామరాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి రితీష్‌రెడ్డి నివాళి



విశాలాంధ్ర-అట్లూరు : ఆత్మీయతకు అభిమానా నికి పార్టీలకు హద్దులు అడ్డుకావని మృతి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు మాజీ మం డల పార్టీ అధ్యక్షుడు కురువృద్దుడు ఆత్మీయుని అంత్యక్రియలు ముగిసే వరకు ఉన్న తనకున్న ఆప్యాయతను చాటుకున్నారు. రితీష్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి అంత్యక్రియలు ముగిసే వరకు అక్కడే ఉండడాన్ని పార్టీ నాయకులు ప్రజలు అభిమానం అంటే ఇలా ఉం డాలని మాట్లాడుకోవడం విశేషం. అనంతరం ఆగి పేదల మనిషిగా బద్వేల్ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయ కుడు రితీష్ రెడ్డి ప్రజా మన్నలు పొందారు. నియోజ వర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డికి ఆత్మీయ నాయకుడిగా బోవిల్ల రాజగోపాల్ రెడ్డి 77 వయసు శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న రితీష్ రెడ్డి పార్టీ ప్రచారంలో బిజీ బిజీగా ఉన్నప్పటికీ రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డి, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి లఆధ్వర్యం లో హుటాహుటిన అట్లూరు గ్రామానికి వచ్చేసి బోవిల్ల రాజగోపాల్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తనతో రాజకీయంగా ఎంతో సఖ్యతగా ఆప్యాయంగా రాజకీయ గురువుగా ఉండే రాజగోపాల్ రెడ్డి మృతి చెందడం తనకు తీరని వేదన మిగిల్చిందని రితీష్ రెడ్డి ఆవేదన చెందారు. దాదాపు గంట సమయం పాటు అధిక ఉష్ణోగ్రతను లెక్కచేయకుండా రాజగోపాల్ రెడ్డి భౌతిక కాయం దగ్గరే ఉండి అంతిమ సంస్కారం లో రాజగోపాల్ రెడ్డి పై రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను తెలుగు యువత అధ్యక్షుడు జై కృష్ణారెడ్డి, గోపి కృష్ణారెడ్డి లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి, మాజీ మండలాధ్యక్షుడు బోవిళ్ళ రామకృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బాలమున్ రెడ్డి మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి, సూరా రెడ్డి, మున్నెల్లి ప్రభాకర్ రెడ్డి, మున్నెల్లి మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్ నాథ్ రెడ్డి, పొత్తపి నరసింహ, పాతట్లూరు ఈశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, నరసారెడ్డి, అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవ్, దేవర వెంకటేష్, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవలు తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నిరుపేదలకు అన్నదానం చేయాలనే ధృడ సంకల్పంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చల్లా మహేష్ యాదవ్ అన్నారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద శనివారం సందర్భంగా చల్లా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి బెల్లం పాయసం, ఫ్రై రైస్, దాల్చా, పెరుగన్నం, టమోట చట్నీ రుచికరమైన భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించిన చల్లా మహేష్‌ను పలువురు ప్రజలు అభినందించారు.

రేపు రుద్రహోమం, శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 6వ తేదిన సోమవారం నాడు శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ఉదయం 6గంటలకు రుద్రహోమం, సాయంత్రం 5గంటలకు శివపార్వతుల కళ్యాణము జరుగుతుందని, కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హోమములు చేయించుకోవాలి అనుకున్న వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

నిత్యావసర సరుకులు పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని నేతాజి నగర్‌కు చెందిన మేడ పార్వతమ్మ అనే దివ్యాంగురాలు అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కుటుంబానికి దాతలు వల్లంశెట్టి సురేష్, శ్రీమతి శ్రీ త్రివేణి సహకారంతో రెండు నెలలకు సరిపడా సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ దాతలైన వల్లంశెట్టి సురేష్, శ్రీ త్రివేణి వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మీ సేవలు మరెంత మంది దివ్యాంగులకు సహాయపడతారని మీరు సహకరిస్తే మాలాంటి దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

..ప్రోత్సహించొద్దు

(మొదటి పేజీ తరువాయి) నియోజకవర్గంలో యువతతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకే వచ్చానని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, రాజంపేట నియోజకవర్గంలోనూ టిడిపి జెండా రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట నియోజకవర్గ యువత కు తాము అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం, చమర్తి జగన్ మోహన్ రాజు, సుగువాసి ప్రసాద్ బాబు,టీ. లక్ష్మీనారాయణ, నాగోతు రమేష్ నాయుడు, వేమన సతీష్, గన్నె సుబ్బనరసయ్య, సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అధికారంలోకి వస్తే

రూ.2 లక్షల వరకు రైతుల రుణ మాఫీ: బత్తయ్య నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాహుల్ గాంధీ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతుల రుణాలను 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని గోపాల కృష్ణపురం, కమకుత్తూరు, అక్కుర్తి, ఉడవలపాడు, ముచ్చివేలు ,ముద్దుముడి, మంగళ పూరి, యలివేడు, రెడ్డిపల్లి, ఓబిలాయపల్లి తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు విస్తృతంగా పర్యటించారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పాకాల గ్రామ పంచాయతీ గుట్టకింద ఇండ్లు నందు శనివారం తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి పులివర్తినానిని ఎమ్మెల్యేగా, దగ్గు మళ్ళ ప్రసాదరావు ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రావు,కాలప్ప,డేవిడ్ సురేష్ ,లక్ష్మీపతి ,నవీన్ పాల్గొన్నారు.

ఓజిలిలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -ఓజిలి: పేద, బడుగు ,బలహీన , వర్గాల వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఓజిలి మండలంలో కొత్తచెరువు, అత్తివరం, తిరుమల పూడి, మాచవరం, ముమ్మాయపాలెం, మన వాలి తదితర గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 13వ తేదీ జరుగు సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యే గాను ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రవీంద్ర రాజు, ఎంపీపీ అరుణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆదర్తి హరినాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జరుగుమల్లి బాబు రెడ్డి, రాజారాం రెడ్డి, మధు రెడ్డి ,పాల్చూరు పెద్ద వెంగయ్య యాదవ్, సర్పంచ్ గోపాలయ్య, మహేంద్ర, వేణు రెడ్డి, రాజారెడ్డి రఘు రామరాజు, వెంకట సుబ్బరాజు ,దామోదర్ రాజు జె సి ఎస్ ఖాదర్ బాషా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ

చిత్తూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

విశాలాంధ్ర -చిత్తూరు : అభివృద్ధికి పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ నేనని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్చెప్పారు. శనివారం ఆయన చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో ఇండియా కూటమితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దేశంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, విజయ గౌరీ, ధనలక్ష్మి, సుబ్బయ్య, చక్రం చందన పాల్గొన్నారు

ఎస్సీ ఎస్టీ నిధులను పక్కదారి పట్టించిన వైసీపీ ప్రభుత్వం

మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు

విశాలాంధ్ర -చిత్తూరు : ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా దారి మళ్లించిందని మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు ధ్వజమెత్తారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకంగా ఎటువంటి పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఎస్సీ ఎస్టీలను చంపి డోర్ డెలివరీ చేసిన నాయకులకు మాలలు ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. జిల్లాలో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు మాల మహాసభ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నేతలు, రాజ్ కుమార్. ధనుంజయరావు. మునుస్వామి. ఎస్ విజయభాస్కర్. విజయ్ కుమార్. చిట్టిబాబు విజయ్ కుమార్, ఉష, రోజా, తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని కోరారు. శివారెడ్డి, మాతయ్య ఆధ్వర్యంలో వీరు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం. దుర్గారెడ్డి, ఎస్. వెంకట రెడ్డి, పి. రాఘవరెడ్డి, బి. వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, బి.మహేష్ రెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, మునిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, జగదీశ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వినాయక రెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి, చెంచుమునిరెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇరకం దీవిలో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - తడ : శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి ట్రైనీ ఎస్ పీ మనీష్ దేవారాజ్ పాటిల్ ఆధ్వర్యం లో శనివారం బిఎస్ఎఫ్, పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ పీ ఇరకం దీవి ప్రజలతో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ఓటర్లకు ధైర్యాన్ని కల్పించడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇరకం , ఇరకం కుప్పం గ్రామాలలో బిఎస్ఎఫ్ బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ లు అన్ని ప్రాంతల్లో బీనిర్వహించడం జరుగుతుందని,ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సూళ్లూరుపేట సీ ఐ మధుబాబు ,తడ ఎస్ ఐ పీ నరసింహారావు పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి పార్టీని గెలిపించండి

బోయ కొండ మాజీ చైర్మన్ ప్రచారం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె. వెంకటరమణ రెడ్డి వారి అనుచరులు జల్లి మనోహర్ చిత్తూరు జిల్లా టిఎస్ ఎస్ అధ్యక్షులు. టిడిపి పార్టీ మాజీ ఎంపీపీ డాక్టర్ కృష్ణవేణి జై కుమార్. మాజీ జెడ్పిటిసి రాధా కిషోర్ గౌడ్. మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్య శెట్టి ఆధ్వర్యంలో మండలంలోని కమ్మనపల్లి పంచాయతీలో ఇంటింటికి టిడిపి పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా బోయకొండ మోడీ చైర్మన్ ఎస్ కె. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలమనేర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గెలుపొందేలా నియోజకవర్గంలో ఓటర్లకు అధిష్టానం ప్రవేశపెట్టిన పథకాలు జరగబోయే అభివృద్ధి పై వివరించి తెలుగుదేశం పార్టీ గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చలపతి. ఎం కొత్తూర్ మాజీ సర్పంచ్. కృష్ణమూర్తి టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు అధిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పేదల భవిష్యత్తును మార్చే పరిపాలన వైయస్సార్‌దే

బియ్యపు శ్రీవాణిరెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : పేదింటి భవిష్యత్తును మార్చే పరిపాలన వైయస్సార్ ప్రభుత్వందే అని, కరోనా కష్టకాలంలో మీకు అందుబాటులో ఎవరున్నారో ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బియ్యపు శ్రీవాణి రెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రేణిగుంట మండలం అత్తూరు గ్రామ పంచాయతీలో అత్తూరు, ఎస్సీ కాలనీ, అరుంధతి వాడ, అమ్మవారి పట్టెడ లలో శనివారం బియ్యపు శ్రీవాణి రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి, సర్పంచ్ ప్రసాద్, దయాకర్ రెడ్డి,వెంకట రామి రెడ్డి, రవికుమార్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, త్రివిక్రమ్ , రామయ్య, బాల, సాంబ, హరినాథ్ యాదవ్, సునీల్, చిట్టి యాదవ్, సతీష్, ప్రేమ్, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో తెదేపా ప్రచారం

విశాలాంధ్ర - వి.కోట: వి. కోట మేజర్ పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం చేపట్టింది. ఈ నెల 13 వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజి మంత్రి అమర్నాథ్ రెడ్డి ని, ఎంపీ అభ్యర్థిగా దగ్గుమల్ల ప్రసాద్ రావును గెలిపించాలని ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ రాము, బూత్ కన్వీనర్ ప్రభాకర్, ప్రతాప్, మురుగేష్, సతీష్, అమర, మురళి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం 19వ వార్డు పరిధిలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే ప్రజల సంక్షేమం

రాష్ట్ర నేతలు గోవర్ధన్ రెడ్డి, రమణ రెడ్డి

విశాలాంధ్ర –మైలవరం : టీడీపి అధినేత చంద్రబాబు తోనే ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందని రాష్ట్ర కూటమి నేతలు గోవర్ధన్ రెడ్డి, రమణ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని దోడియం, ముక్కబావిపల్లె గ్రామాలలోమల్లెల రవీంద్ర రెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాకూటమి నేతలు గోవర్ధన్ రెడ్డి, రమణ రెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక్క ఏడాది కూడా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను సీఎం జగన్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు లో ఉక్కుపరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామని జిల్లా ప్రజలను సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే మోసం చేశారని ఆరోపించారు. వైసీపీ నాయకులు ప్రజా ధనాన్ని దోచుకున్నారని ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు.కడప ఎంపీ టీడీపి అభ్యర్థి భూపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తు కు, జమ్మలమడుగుఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి సైకిల్ గుర్తు కు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మల్లెల గురివి రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, మల్లెల రవీంద్ర రెడ్డి, పాపిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి,నిలికంఠ రెడ్డి,భాస్కర్ రెడ్డి,బాలరాజు యాదవ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నగేష్‌కు వైవియూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం చరిత్ర, పురావస్తు శాఖ పరిశోధక విద్యార్థి పి.నగేష్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య పర్యవేక్షణలో "అనంతపురం జిల్లాలో రాక్ ఆర్ట్" పై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. వైవీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్మార్గదర్శకం మేరకూ నియమితులైన పరిశోధకుల బృందం పి నగేష్ సమర్పించిన థీసిస్ ను అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ణయించారు. ఆ మేరకు వైవియు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర రెడ్డి పరిశోధకుడు నాగేష్ కు డాక్టరేట్ నోటిఫికేషన్ ప్రకటించారు. నగేష్ రాసిన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ గ్రహీతను వైవియు విసి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య షావల్లీ ఖాన్, చరిత్ర పురావస్తు శాఖ అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

కుటుంబాలు వైసిపి వీడి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో శివానగర్ లో శుక్రవారం మాజీ కౌన్సిలర్ ఉంటా నరసింహులు గాలిబోయినవెంకటరమణ శుభ రామయ్య పుత్త వేణు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు వైకాపా వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి ఎన్డీఏ కుటమీ అభ్యర్థి బొజ్జా రోషన్న తెలుగుదేశం పార్టీ కండవల వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని కల్ల బొల్లి మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది అన్నారు నిరుద్యోగులను అయితే జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇస్తామని ఒక ఉద్యోగం ఇవ్వలేదన్నారు మెగా డీఎస్సీ అని ఒక టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న రైతులకు సాగు నీరు ఆ0డాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలన్నారు బద్వేల్ అసెంబ్లీ స్థానంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం పువ్వు గుర్తుపైన పార్లమెంట్ అభ్యర్థి భూపేసి రెడ్డి సైకిల్ గుర్తు పైన ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి రంగయ్య మహబూబ్ బాషా కాట్రాజు భారతీయ జనతా పార్టీ శ్రీనివాస్ రెడ్డి సతీష్ రెడ్డి జనసేన నాయకులు మునిసిపాలిటీ కార్యదర్శి చిన్ని సుబ్బారావు నందా రమేష్ శ్రీనివాసులు సాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు త్రిబుల్ యాక్షన్‌తో ప్రజలను మభ్యపెడుతున్నాడు

జిల్లా విషయం లో మదనపల్లి రాయచోటి, రాజంపేట ప్రజలను మోసం చేస్తున్నారు.
చంద్రబాబు మేనిఫెస్టో అమలు చేయాలంటే ఏడాదికి 1.20 లక్షల కోట్లు కావాలి.
ప్రజల ఆస్తుల భద్రత కోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - వైఎస్ఆర్సిపి నేతల స్పష్టం.

విశాలాంధ్ర–మదనపల్లి : చంద్రబాబు త్రిబుల్ యాక్షన్ తో ప్రజలను ఓట్లు కోసం మభ్యపెడు తున్నాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక దేశాయ్ తిప్పా రెడ్డి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ చంద్రబాబు మదనపల్లి లో మదనపల్లి ని జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇవ్వడం, రాయచోటి లో అన్నమయ్య జిల్లా కొనసాగిస్తామని చెప్పడం, రాజంపేట లో జిల్లా కేంద్రం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయానడం పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2014 లో 660 హామీలను ఇచ్చి వాటి లో ఆరు మినహా అన్నింటిని విస్మరించారని విమర్శలు గుప్పించారు. 2024 లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏడాదికి 70 వేల కోట్లు కావాలని, వాటిని కొంచెం పెంచాలంటే మరో 15 వేల కోట్లు కావాలని చెప్పారు. రాష్ట్రం లో 60 శాతం ఆదాయం పెరిగిన హామీలు అమలు చేయడం కష్టం గా వుందన్నారు. ఈ నేపథ్యంలో 13 జరిగే ఎన్నికల్లో వంచన చేసే బూటకపు హామీలను నమ్ముతారా లేదా నిజాయితీగా అమలుచేసే నాయకుడికి అండగా ఉంటారా ప్రజలే నిర్ణయించాలని కోరారు. ప్రజల ఆస్తుల భద్రత కోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2019లో తీసుకు వచ్చారని, అయితే దీనిపై తెలుగుదేశం తప్పుదోవ పట్టిస్తు అయోమయానికి గురి చేస్తూ ఉండడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ చంద్రబాబుకు గెలిచే అవకాశాలు సన్నగిల్లడం తో నే ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. మదనపల్లి జిల్లా విషయంలో మూడు ప్రాంతాలకు ఇస్తున్న హామీలే ఇందుకు నిదర్శనం అన్నారు. కేవలం ఓట్ల కోసం అయోమయానికి గురిచేస్తున్న చంద్రబాబుకు ప్రజలే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని ఎద్దేవా చేశారు. జిల్లా విషయంలో చంద్రబాబునాయుడు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పంపిణీలో చంద్రబాబు కు వృద్ధుల ఉసురు తగిలి ఇంటికి వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, సర్పంచ్ ఆనంద పార్థసారథి, సర్పంచ్ బుడ్డన్న, నాయకులు వెలుగు చంద్ర, సాయి ప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి గ్రామంలోనూ పోరుమామిళ్ల 18 వ వార్డు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అడ్వైజర్ పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఆప్కాబ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మండల ఉపాధ్యక్షులు సి భాష రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి. ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. లక్కీ నేను ఓబయ్య. శివయ్య. పేట సుబ్బయ్య. తోట ప్రసాద్. కె గురు ప్రసాద్. పీరయ్య. రాళ్లపల్లి నరసింహులు. ఎంపీటీసీ ఇసాక్. సీతారాం రెడ్డి. రామిరెడ్డి. సరే ప్రసాద్. ఎంపీటీసీ గుర్రప్ప. కృష్ణారెడ్డి విద్యా కమిటీ ప్రెసిడెంట్ గురప్ప మరియు వైసీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎలక్షన్లకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చడం జరిగిందని మళ్లీ ఇప్పుడు అవే సంక్షేమ పథకాలను కొనసాగిస్తానని చెప్పడం జరిగిందని చంద్రబాబు చేసిన కుట్ర వల్లే అవ్వ తాతల పెన్షన్లు కు బ్రేక్ పటం జరిగిందని గతంలో మాదిరిగా కాకుండా వాళ్ళ ఆఫీసు జుట్టు బ్యాంకులు చుట్టూ తిరుగుతూ పద్దుల సంఖ్యలో వృద్ధులు మరణించడం జరిగిందని దీనంతటికీ కారణం తెలుగుదేశం పార్టీ నేత చంద్రబాబు అని అన్నారు. కావున వచ్చే 13 వ తారీకున ప్రతి ఒక్కరు కూడా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే బాధ్యత మనందరిపై ఉన్నదని అప్పుడే అభివృద్ధి సంక్షేమం ఈ రాష్ట్రంలో జరుగుతుందని చంద్రబాబు 2014 నుండి 2019 వరకు 66 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేదని ఇప్పుడు మళ్లీ ఆరు హామీలను ప్రజలను మోసం చేసే దానికి మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు ఎవరు నమ్మి మోసపోవద్దని అన్నారు.

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం

విశాలాంధ్ర–పెద్దమండెం: మండలంలో ని మందల వారి.పల్లి పంచాయతీ లో వైసార్సీపీ ఏమల్యే ద్వారకా నాద రెడ్డి గెలుపు కోసం భార్య కవితమ్మ శనివారం మందల వారి పల్లి పంచాయతీ లో గల అన్ని గ్రామాలలో విశ్రు తంగా పర్యటించి ఫాన్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్గా ద్వారకనాద రెడ్డిని ఎంపీగా మిథున్ రెడ్డి కి భారి మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమం లో సిద్దవరం చలంకుంట విశ్వనాథ్ రెడ్డి ఎంపీపీ జట్పీ టీసీ గ్రామ సర్పంచలు మరియు ఎంపీటీసీ లు మరియు ప్రజలు పాల్గొన్నారు

బిఎల్ఓలచే ఇంకా

పంపిణీ కాని ఓటర్ స్లిప్పులు

విశాలాంధ్ర–పీలేరు :–కేంద్ర, రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారులు సార్వత్రిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎక్కడ కూడా ఓటరు తమ ఓటును వినియోగించుకోవాలన్న నిబంధనను ప్రచార సాధనాలు,వార్తాపత్రికల ద్వారా తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఎల్ వో లు ఇంతవరకు ఓటర్ స్లిప్పులు ఓటర్లకు అందివ లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏవో కొద్దిమందికి మాత్రమే ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడంతో ఓటర్లలో తమ ఓటు ఉందో లేదో స్లిప్పులు ఇంతవరకు చేరలేదన్న భావన వెల్లువెత్తుతున్నది. అయితే ఇరు పార్టీలకు చెందిన చోట నాయకులు తమ గుర్తుతో కేటాయించిన కవర్ తో ఓటర్ జాబితాను తీసుకొని ఓటర్ స్లిప్పులను అక్కడ ఉండే కొద్ది మందికి పంపిణీ చేయడంతో ఓటర్లలో గందరగోళ పరిస్థితి నెలకొంది. కొంతమందికి తమ, తమ పార్టీలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులు ఉంటే నగదు పంపిణీ చేస్తామని బహిరంగా తెలపడంతో ఇదేమి ఖర్మ అనే భావన నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని బి ఎల్ వోలచే ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని పలువురు ఓటర్లు కోరుతున్నారు.

ఎన్‌డీఏ కూటమిలోకి పలు కుటుంబాలు

విశాలాంధ్ర–కొండాపురం: మండలంలోని బుక్కపట్నం గ్రామానికి చెందిన రామాంజల్ రెడ్డి, హనుమంత రెడ్డి, నాగేశ్వర రెడ్డితో పాటు వారి అనుచరులను బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సమక్షంలో ఎన్డీఏ కూటమిలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. అదేవిధంగా మండలంలోని దొబ్బుడుపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలు మాజీ మంత్రి ఆది సోదరుడు శివనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి పూర్తిగా సహకరించాలని, పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర- రాయచోటి: సంబేపల్లి మండల పరిధిలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పోలింగ్ కేంద్రాన్ని గుట్టపల్లి గ్రామం గుడియవాండ్లపల్లి లోని పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల అబ్జర్వర్ దిల్ నవాజ్ అహ్మద్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు . విద్యుత్ సౌకర్యం, వికలాంగులు పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపు, ఫ్యాన్లు తదితర అంశాలను పరిశీలిం చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా చిన్న చిన్న లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఎన్నికల అబ్జర్వర్తోపాటు ఎస్ఐ రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర - బద్వేలు : శని వారం బద్వేలు పట్టణం నందు గల రత్నం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మహనీ యుల జయంతుల ఉత్సవాల నిర్వహణ, కమిటీ ఆధ్వర్యాన, సభాధ్యక్షులుగా కమిటీ అధ్యక్షులు తలారి రత్నం, కార్యనిర్వహణ కమిటి ప్రధాన కార్యదర్శి బద్వేలు గురు మూర్తి .బద్వేలు పట్టణం లో వున్న 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లో 2024 యస్.యస్.సి పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ ఉన్నత శ్రేణి మార్కులు సాధించిన 18 మంది విద్యార్థినీ విద్యార్థులకు మహనీయుల లోగో మెమెంటో, ప్రశంసా పత్రము,పూలే,అంబేడ్కర్, స్వామి వివేకానంద గార్ల జీవితచరిత్రల పుస్తకాలు మరియు విద్యార్థుల తల్లిదండ్రు లకు దుశ్శాలువా పూలమాల బుకేతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తలారి రత్నం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలతో కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయి చేరుకోవాలని, పిలు పునిచ్చారు. మహనీయులను స్మరించుకొని వారి ఆశయాల సాధనకు కృషిచేయుటకు బద్వేలు పట్టణంలో అన్నివర్గాల ప్రజాస్వామ్య వాదులు కమిటీ గా ఏర్పాటు చేసుకొని ఈరోజు విద్యార్థులను అభినందించి ప్రోత్సహిం చడం జరిగింది. సాంప్రదాయం ఆరంభమైనది, విద్యార్థులం దరూ మహనీయుల జీవితచరిత్రలను చదివి సమ సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురవ య్య, డేవిడ్,కమిటీ సభ్యులు రామయ్య, నాగార్జున, ప్రసాద్,విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరైనారు.

డాక్టర్ అభిషేక్‌రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర- లింగాల: ఎన్నికల ప్రచార నిమిత్తం వెళ్లిన డాక్టర్ అభిషేక్‌రెడ్డికి అక్కులుగారిపల్లె, తేర్నాంపల్లె గ్రామాల్లో ఆయా గ్రామ వైసీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆయన ఆయా గ్రామాల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖం డ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జగన్ సంక్షేమ పథకాలతోనే..

పేదల జీవితాలలో వెలుగులు

వైసిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర – సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో సుండుపల్లె పంచాయతీ తో పాటు సొంతం వారి పల్లి పంచాయతీలో సామసేనిగడ్డ, మల్లక్కా గారిపల్లె, పెద్దబలిజపల్లె, ఏటిగడ్డ రాచపల్లె, కొండలతూర్పు, సొంతం వారిపల్లె, పాపన్నగారిపల్లె, కేతిరెడ్డిగారిపల్లె, గుండ్లపల్లె కాస్పా,ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ సంక్షేమ పథకాల తోనే పేదల జీవితాలలో వెలుగులు నిండాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్, ఉచిత విద్యుత్, 108,104 పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్నారు. తండ్రికి తగ్గ తనయుడు లాగా జగన్ పాలనలో సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ,అమ్మఒడి తదితర పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. జగన్ సంక్షేమ పథకాలతో పేదలకు ఆనందం జగన్ సంక్షేమ పథకాలతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు.ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా, విలేజ్ క్లినిక్ లకు శాశ్వత భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. చంద్రబాబు తన ఎన్నికల ప్రచారాలలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా, కరోనా విపత్కర పరిస్థితులు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలుపుదల లేకుండా, సంక్షేమ క్యాలెండర్ ను పెట్టి చెప్పినదాని కన్న మిన్నగా, ముందుగా అందించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుం దన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చిన చరిత్ర జగనన్న దేనని అన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చిన చరిత్ర జగన్దేనన్నారు. చంద్రబాబు గతఎన్నికల సమయంలో 650 కు పైగా హామీలిచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను మోసగించా రన్నారు. రైతు రుణాలు, డ్వాక్రా రుణాలు సు మాఫీ చేస్తామని చంద్రబాబు అప్పట్లో హామీలు ఇచ్చి నెరవేర్చక మహిళలు,అన్ని వర్గాల ప్రజలను మోసాగిం చా రన్నారు. ఇప్పుడు ఎన్నికల లో కూడా రూ 3 లక్షల కోట్ల కు పైగా హామీలి చ్చారని, వాటిని ఎలా అమలు చేస్తారో వివ రంగా చంద్రబాబు చెప్పడం లేదన్నారు. అసాధ్యమైన హామీలతో చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టా లని చూస్తు న్నారన్నారు. జగన్ ఏదైనా మాట ఇస్తే తప్పక నెరవేరుస్తారన్న నమ్మకం ప్రజల్లో బలం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రపరెడ్డి అజంత రాణి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, పూతిరెడ్డి శివా రెడ్డి, యర్రపురెడ్డి ఆనంద రెడ్డి ఆదాం, ఎంపీటీసీ నాగేశ్వ రావు, నాగార్జున, గంగరాజు, రెడ్డయ్య రాజు, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, మునిస్వామి, బెల్లం సంజీవరెడ్డి, వీరంరెడ్డి శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ రామా జయచంద్ర, రమణ రెడ్డి, మోహన్ నాయక్, సుబ్బారామనాయక్, ఆలీ, సబ్జాన్, వేణుగోపాల్, జేసీఎస్ కన్వీనర్ రహమాన్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ నాయుడు, గంగరాజు, మాజీ ఎంపీటీసీ చంద్రనాయక్, మస్తాన్, అఫ్రీద్ పాల్గొన్నారు.

నేడు అగ్రిగోల్డ్ సమస్యలపై సమావేశం

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాక

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్క రించడంలో టిడిపి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయి వారి సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి రాజంపేట నియోజకవర్గంలో కూడా అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం నిర్వహిస్తున్నా రు. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ కస్టమ ర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియే షన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు హాజరవుతు న్నట్లు అసో సియేషన్ రాజంపేట నాయకులు సుబ్బ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమా వేశానికి అగ్రిగోల్డ్ బాధితులు అంద రూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

వైసీపీలో ఉక్కపోతతో టీడీపీలోకి వలసలు

చెన్నూరులో వైసీపీ ఖాళీ

విశాలాంధ్ర-చెన్నూరు : అసలే ఎండాకాలం ఈ ఉక్కపోతతోనే తట్టుకోలేక ప్రజలు అల్లాడిపోతుంటే వైసీపీలో ఉన్న ఉక్కపోతతో ప్రతిరోజు టీడీపీలోకి వలసలు వస్తున్నాయి. శనివారం మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పెదబల్లె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 80 కుటుంబాలకు పైగా టీడీపీలోకి చేరాయి. వీరిని కమలాపురం నియోజకవర్గ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుత్తా నరసిం హారెడ్డి మాట్లాడుతూ వైసీపీలోని అరాచకాలే తెలుగుదేశం పార్టీని గెలిపించేలా ఉన్నాయని అందుకోసం టీడీపీలోకి భారీగా ప్రతి మండలంలో వలసలు వస్తున్నా రన్నారు. శుక్రవారం 100 కుటుంబాలు చేరాయని శనివారం కూడా 80కుటుంబాలు పైగా పార్టీలో చేరాయన్నారు. ప్రతి ఒక్కరికీ చంద్రబాబు నాయుడు పొందుపరచిన సూపర్ సిక్స్ పథకాలు అందించడం జరుగుతుం దన్నారు. వైసీపీలో రోజురోజుకు అరాచకాలు శృతిమించుతున్నాయని వారి దగ్గర ధనబలం ఉందని పేర్కొన్నారు. అయినా ప్రజలు టీడీపీ వైపే మొగ్గుచూపుతున్నారని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయంసాధిం చడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామకోటి రెడ్డి, కడప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివా రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం నాయకులు గుమ్మళ్ల మల్లి కార్జునరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జి బుజ్జన్న, మండల ఉపాధ్యక్షుడు కుంచం రామకృష్ణారెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు రాజాప్రతాప్‌రెడ్డి, షబ్బీర్ హుసేన్, కాపు నాయకులు ఆకుల ప్రసాద్‌బాబు, యువ నాయకులు గోర్ల పుల్లయ్యగారి శివారెడ్డి, ఆకుల చలపతి, పాలగిరి పెద్ద సుబ్బారెడ్డి, రాంప్రసాద్, చెన్నయ్య, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలల్లో ఫుట్‌పెట్రోలింగ్

విశాలాంధ్ర-లింగాల: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో లింగాల మండలం కోమన్నుతల, మురారి చింతల, అంబకపల్లి లో ఫుట్ పెట్రో లింగ్ నిర్వహించారు. అనంతరం కిటిక ల్ గ్రామాలైన ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీ సులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని సీఐ ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో లింగాల ఎస్.ఐ బి.వి కృష్ణయ్య ,పాల్గొన్నారు.

ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ 1, 3, 5, 7 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డితో కలిసి తన ఛాంబర్‌లో శనివారం ఉదయం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, ఎర్త్ సైన్స్ పరీక్షలు జనవరి మాసంలో జరిగాయని తెలిపారు. ఎర్త్ సైన్స్ మొదటి సెమిస్టర్ లో 86.67 శాతం మూడో సెమిస్టర్‌లో వంద శాతం, 5వ సెమిస్టర్‌లో వంద శాతం 7వ సెమిస్టర్ లో వంద శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఐదేళ్ల ఎంఎస్సీ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్ష ఫలితాల్లో మొదటి సెమిస్టర్ లో 92శాతం మూడు,ఐదు సెమిస్టర్లలో వంద శాతం, 7వ సెమిస్టర్ లో 82.35 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా పరీక్షల విభాగాన్ని వంద శాతం ఫలితాలు సాధించిన ఆయా శాఖలను వీసీ అభినందించారు. ఫలితాలు విడుదల కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ గంగయ్య, ప్రొఫెసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.